మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ఉచిత వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 01 ప్రభాతవార్త:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో భవన నిర్మాణ కార్మికులకు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్మిక ఆత్మీయ సంబురాల్లో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లాలో నిర్మాణ రంగ కార్మికులకు 3 రోజుల పాటు నిర్వహిస్తున్న ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని స్థానిక బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వేల మంది నిర్మాణ కార్మికులు స్త్రీ పురుషులు ఉన్నారని, ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా ప్రచారం చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఉచిత వైద్య పరీక్షల అనంతరం రిపోర్టులు వచ్చాక మరో రోజు వైద్య చికిత్స శిబిరం నిర్వహిస్తామన్నారు. రక్త, మూత్ర పరీక్షల వల్ల రాబోయే వ్యాధులను నిర్ధారించుకొని మెరుగైన వైద్యం పొందవచ్చునన్నారు. లేబర్ కార్డు కలిగి ఉన్న వారు కార్మిక శాఖ సహకారంతో 3 రోజులు ఉచితంగా 50 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, రక్త చక్కెర పరీక్షలు, చెవి, కంటి పరీక్షలు, ఊపిరితిత్తులు, రక్త మూత్ర పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు వైద్య పరీక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి అబ్దుల్ షఫియోద్దిన్, సీఎస్‌సీ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్, క్యాంప్ ఇన్‌చార్జి అజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి

### గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, మే 1 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంతో దూరం నుండి వ్యయ ప్రయాసలకోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 40 దరఖాస్తులను స్వీకరించగా అందులో ఆసరా పెన్షన్‌కు సంబంధించి 2, భూ సమస్యలపై 38 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, ఏఓ యాదగిరి, సూపరింటెండెంట్ మదనమోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

**వేసవిలో బలవర్ధకమైన అంబలి..**

వేసవిలో బలవర్ధకమైన అంబలి తాగడం వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం పాత బస్టాండ్‌లో 1983,84 సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు జిల్లా కలెక్టర్‌కు బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం గద్వాలకు వచ్చే ప్రజలకు అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కరుణకుమార్, ప్రధానకార్యదర్శి శివరతన్, కోశాధికారి రామకృష్ణలతో పాటు గద్దంకృష్ణారెడ్డి, నామాల శ్రీకాంత్, శ్రీనివాసులు, జనార్ధన్‌గౌడ్, శ్రీవాణి, గోమతి, సుజాత, నాగరాణి పాల్గొన్నారు.

## సమస్యలను సత్వర పరిష్కరించేలా చూడాలి..

### వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి, మే 01 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. సోమవారం ఐడీఓసీ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసలకోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి దరఖాస్తుపై సంబందిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబందిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 30ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలి..

### కలెక్టరేట్‌లో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ జి.రవినాయక్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 1 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలని జిల్లాకలెక్టర్ జి. రవి నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశం మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఇటీవల అకాలవర్షాలు కురుస్తున్నందున పట్టణాలు, గ్రామాలలో రోడ్లపై నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాని, శానిటేషన్‌పై దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే దరఖాస్తులపై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీ కరించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరిస్తే బాగుంటుందని సూచించారు. వారి పరిధిలో పరిష్కారం ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లే వాటిని జాప్యం చేయకుండా తక్షణమే నివేదించి వాటిని సైతం పరిష్కరించాలని తెలిపారు. ఆయా ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్య పరిష్కారం అయ్యే వరకు సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సోమవారం సైతం ఎప్పటిలాగే భూములకు సంబంధించిన ఫిర్యాదులు, వ్యక్తిగత ఫిర్యాదులు, ఉద్యోగ, ఉపాధి అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జడీన సీఈఓ జ్యోతి, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, డిఆర్‌డిఓ యాదయ్య, ఆర్డీఓ అనిల్‌కుమార్‌తో పాటు జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిలాల్ల కలెక్టర్ కొన్ని ఫిర్యాదుల పరిష్కారం నిమిత్తం తహసిల్దార్‌లో విడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తహసిల్దార్‌లకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక జిల్లా స్థాయిలో అధికారుల ద్వారా పరిష్కారం అయ్యే ఫిర్యాదులను సంబంధిత జిల్లా అధికారిని తన దగ్గరకు పిలిపించుకుని ఆ సమస్యను పరిష్కరించేందుకు ఆదేశాలు జారీ చేశారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవికుమార్

## దివ్యాంగుల పెన్షన్‌కై సదరం సర్టిఫికెట్ తప్పనిసరి

### నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, మే1 ప్రభాతవార్త:** ప్రతిసోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ కోయశ్రీహర్ష నేరుగా ఫిర్యాదుదారుల ద్వారా ఫిర్యాదులు స్వీకరించారు. దివ్యాంగుల పెన్షన్‌కై సదరం సర్టిఫికెట్ తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. సదరం క్యాంపు ప్రతి బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజావాణిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రజల ద్వారా తనే స్వయంగా ఫిర్యాదుదారుల ద్వారా స్వీకరించి పరిష్కారం అయ్యేటట్లు ఫిర్యాదుదారులకు సలహాలు, సూచనలు చేశారు. సమస్యల పరిష్కారానికి మీసేవలలో దరఖాస్తు చేసుకోవాల్సిన విధానాన్ని వారికి వివరించారు. ఎలాంటి సమస్యఉన్నా తహసిల్దార్ కార్యాలయం, లేదా నేరుగా తనను సంప్రదించ చాలన్నారు. సమస్యలను పరిష్కరించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని దళారుల చేతుల్లో మోసపోవద్దన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో పిఎస్ నాగేంద్రప్రసాద్, ఎఓ నర్సింగ్‌రావు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

# ఐదేండ్లు.. 50వేల ఉద్యోగాలు..!

- అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకున్న ఐటీ టవర్
- దివిటిపల్లి వద్ద 371 ఎకరాల్లో ఐటీ అండ్ ఎనర్జీ పార్క్
- రూ.40కోట్ల వ్యయంతో టవర్ నిర్మాణం
- మే6న ప్రారంభించనున్న మంత్రులు కేటీఆర్,శ్రీనివాస్‌గౌడ్



ఐటీ టవర్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే1, ప్రభాతవార్త :** ఐదేండ్లలో 50వేల ఉద్యోగాలు..వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా మరికొన్ని రోజుల్లోనే ఉద్యోగాల కోవెల నిజం చేసేందుకు ప్రారంభానికి తుది మెరుగులు అద్దుకుంటున్నది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నగరాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా సర్కార్ అడుగులు వేస్తున్నది. ఇందులో భాగంగా రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో ఉన్న మహబూబ్‌నగర్‌ను దశ దిశలా అభివృద్ధి చేసేందుకు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కృషి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ( టీఎస్ఐఐసీ) ద్వారా దివిటిపల్లి శివారులో ఐటీ అండ్ ఎనర్జీ పార్క్ టవర్ భవనం రూ.40కోట్లతో ముస్తాబైంది.

**ఉద్యోగాలు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా..**

పాలమూరు బిడ్డలు ఇక ముందు ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, అమెరికా, ఆస్ట్రేలియా, లండన్ ఇతర విదేశాలకు వెళ్లకుండా ఇక్కడే సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఏర్పాటు చేసేలా సర్కార్ చర్యలు తీసుకుంటున్నది. ఈమేరకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ లండన్, అమెరికా, జర్మనీ లాంటి దేశాల పర్యటనకు వెళ్లినప్పుడు వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. ఏడాదికి 10వేల చొప్పున ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ క్రమంలో అమర్‌రాజా లాంటి భారీ కంపెనీ ఏర్పాటుతో సుమారు 10వేలకు పైగా ఉద్యోగాలు రానున్నట్లు ఐటీ అండ్ మల్టీపర్పస్ కంపెనీల ఏర్పాటుకు దివిటిపల్లి వద్ద 371 ఎకరాల భూసేకరణ చేశారు. రూ.40కోట్లతో ఐదు అంతస్థుల్లో భవన నిర్మాణం చేశారు. ఇదిలా ఉండగా ఐటీ టవర్‌లోనే యువతకు శిక్షణ ఇచ్చి ఇక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నారు. ఈమేరకు నైపుణ్య శిక్షణాభివృద్ధి కేంద్రాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయనున్నారు. యువతనకు ట్రెనింగ్ ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించనున్నారు.



పనులను పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్, కలెక్టర్ (ఫైల్)

**అధికారులు చెబుతున్నారు. మే6న ప్రారంభోత్సవం..**

ఈనెల6న ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ దివిటిపల్లి వద్ద ఏర్పాటైన ఐటీ టవర్ భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈమేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేక శ్రద్ధతో పనులు వేగవంతమయ్యాయి. ఇప్పటికే కలెక్టర్ జి రవినాయక్ ఐటీ టవర్‌ను సందర్శించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. లండన్, జర్మనీ కంపెనీలు ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే మొగ్గుచూపారు.

**ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లొద్దు..**

దివిటిపల్లి ఐటీ అండ్ ఎనర్జీ పార్క్‌లో ఉద్యోగాలు స్టార్ట్ అయితే ఇక ఆగదు. మన ప్రాంత యువతకు ఇక్కడే శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. చదువునుబట్టి రూ. లక్ష వరకు జీతం వచ్చే ఉద్యో గాలు కూడా ఇక్కడే వస్తాయి. మే6న మంత్రి కేటీఆర్ ప్రారంభించనున్నారు. ఇకపై ఊహించ చని రీతిలో మార్పులు వస్తా యి. ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. వేలాది మంది కి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఇటీవలే బడ్జెట్ హోటల్‌కు శంకుస్థాపన చేశాం. పట్టణానికి పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్,అన్ని మల్టీబ్రాండ్ షోరూంలు వస్తాయి. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు. కార్పొరేట్ స్థాయిలో విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కూడా పాలమూరులోనే కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం.



– వీ శ్రీనివాస్‌గౌడ్, ఎక్సైజ్, పర్యాటక, క్రీడాశాఖ మంత్రి

**ప్రత్యేకతల ఐటీ పార్క్..**

- దక్షిణాసియాలోనే అతిపెద్ద లిథియం గిగా సెల్ కంపెనీ రూ.10వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనున్నది.
- ఏకకాలంలో 10వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి.
- ఇక్కడికి సుమారు 100వరకు ఐటీ కంపెనీలు రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.
- ఇప్పటికే దాదాపు 18సంస్థలు ఇక్కడ కంపెనీలు నెలకొల్పేందుకు సమ్మతి తెలిపాయి.
- శంషాబాద్ ఎయిర్ పోర్టుకు అతి చేరువలో ఉండడం
- హైదరాబాద్ –బెంగళూరు నేషనల్ హైవేను ఆనుకొని ఉండడం.
- హైవే నుంచి ఐటీ టవర్ వరకు 100ఫీట్ల రోడ్డుకు శ్రీకారం
- కొత్త స్టార్టప్‌లకు ఇది వేదిక కానున్నది.

# కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి..!

- కొవిడ్ సమయంలో శ్రామికుల సేవలు ఎనలేనివి
- కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త :** కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం జడ్చర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మేడే వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జెండావిష్కరణ చేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కార్మికులు, శ్రామికులు లేనిదే ఏ పని, ప్రాజెక్టు, కనీసం ఒక ఇల్లు కూడా పూర్తి కాదని వారి కష్టం వెలకట్టలేనదిదని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో కార్మికులు సేవలు ఎనలేనివని కొనియాడారు. శ్రమ జీవుల కష్టంతోనే ప్రజా జీవనం సాఫీగా సాగుతుందని పేర్కొన్నారు.



మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**స్వరాష్ట్రంలోనే పల్లెల అభివృద్ధి..**

తెలంగాణ ఏర్పడ్డాకే గ్రామాలు అభవృద్ధి చెందాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో అపరిశుభ్రతతో తాగునీటికి కటకటతో పల్లెలు కళావిహీనంగా ఉండేవని, నేడు పచ్చదనం, పరిశుభ్రతతో ఇంటింటికీ శుద్ధజలం సరఫరా కావడంతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. మండలంలోని నెక్కొండ గ్రామంలో యాదవ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్లు,స్మశాన వాటిక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనరరతం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గొల్లకురుమలు ఎమ్మెల్యేకు గొర్రె పిల్లను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014కు ముందు తర్వాత పల్లెలను బేరీజు వేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి పంచాయతీకి ట్రాక్టర్, వైకుంఠధామం, పల్లెప్రకృతి వనం, పారిశుధ్యంతో గ్రామాలకు మహర్దశ చేకూరిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నెం గోవర్ధన్, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీలచందర్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు జంగయ్య, నాయకులు నాగిరెడ్డి, బృందం గోపాల్, సుదర్శన్‌గౌడ్, ఇమ్ము తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# పేదింటి ఆడపడుచులకు పెద్దన్నగా కెసిఆర్..!

**తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు అండగా నిలిచిన నాయకుడు కెసిఆర్.. తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం..**




కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి,మే 1 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్‌లోని వివిధ వార్డులకు సంబంధించిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ చెక్కులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.ఎమ్మెల్యే,చైర్మన్ చేతుల మీదుగా 103 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యమ సమయంలో పేద ప్రజల కష్టాలను తెలుసుకుని ఆడపిల్లలకు పెళ్లి చేయడానికి తల్లిదండ్రుల ఇబ్బందులను తెలుసుకున్న నాయకుడుగా కళ్యాణలక్ష్మి రూపంలో వారికి అండగా నిలవడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలలో ఆసరా పింఛన్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటు, సబ్సిడి, ఫర్టిలైజర్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ అదేవిధంగా గ్రామాల అభివృద్ధి కొరకు పల్లె ప్రగతిలో భాగంగా డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాలు, పల్లె వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా గ్రామలు పరిశుభ్రంగా ఉంచడానికి ఒక ట్రాక్టర్ స్వీకరించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో పరిశుద్ధమైన వాతావరణం కల్పించడానికి హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొకనకలు నాటడం, ఇంట్లో ఇంటి పక్కల పూలమొక్కలను పెంచడం గ్రామంలో ఎలాంటి అనారోగ్య కారణాలు లేకుండా ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని చెట్లను పెంచడం మంచి ఆక్సిజన్ లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్,వైస్ చైర్మన్ బాబర్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, నరహరిగౌడ్, మహేష్‌కుమార్, నాగరాజు, శ్రీమాన్ నారాయణ, అరుణ్, కో ఆప్షన్ మెంబర్, పట్టణ అధ్యక్షులు గోవిందు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయిశ్యామ్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ధర్మానాయుడు, బిఆర్ఎస్ నాయకులు నాగులు యాదవ్, రామయ్య, రంజిత్, జనార్ధన్‌రెడ్డి, రిజ్వాన్, కురుమన్న, కమ్మరి రాజు, వీరేష్, కృష్ణ పాల్గొన్నారు.



హాజరైన లబ్దిదారులు

## కేఎల్ఐ కాల్వకు గండి..



కేఎల్ఐ కాల్వకు పడిన గండి పడిన దృశ్యం

**వెల్దండ, మే 01 ప్రభాతవార్త:** అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కేఎల్ఐ డీ–82 నిర్మాణ కాల్వలకు ప్రతి యేడాది ఏదో ఒక చోట గండి పడుతూ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారు. మండల పరిధిలోని చెర్కూర్ శివారులో గల సర్వే నెం.591 ఎనుముల శేఖర్‌రెడ్డి వ్యవసాయ పొలంలో కేఎల్ఐ డీ–82 ఇన్‌లెట్ కాల్వకు ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి వ్యవసాయ పొలాల నుంచి నీరు కాల్వకు గండి కొట్టాయి. కాల్వలు నిర్మించే క్రమంలో నిర్మాణ పనులు నాణ్యతగా చేయకపోవడంతో ఎక్కడో ఓ చోట కాల్వలకు గండి పడుతున్నాయి. చెర్కూర్ శివారులో కాల్వ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో నీరు ముందుకు సాగలేక ఎక్కడో ఓ చోట గండి పడుతూ రైతులు వేసిన పంట పొలాలు కూడా మునిగిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యేడాది అయిన కాల్వ పనులు పూర్తి చేసి చివరి ఆయాకట్టు వరకు నీరు అందేనా అని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కేఎల్ఐ కాల్వ పనులు పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌పై శిక్షణ నిర్వహించిన జిల్లా కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి,మే 1 ప్రభాతవార్త :** సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 కార్యక్రమంలో భాగంగా వెరిఫికేషన్‌పై మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పీర్ వెరిఫికేషన్ సంబంధించి ఏర్పాటు చేసిన టీమ్‌లను కేటాయించిన గ్రామ పంచాయతీలో సర్వే త్వరగా పూర్తి చేయమని అందజేశారు. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణకు సంబంధించి ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమంలో ఎస్‌బిఎం అకాడమి టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేసి రెండుగంటల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. అలాగే ఫీర్ వెరిఫికేషన్ గ్రామ పంచాయతీలో ఏవిధంగా చేయాలో ప్రొఫార్మా ద్వారా ఎస్‌బిఎం కన్సల్టెంట్లు వివరించడం జరిగింది. జడ్పీ సీఈఓ జ్యోతి, డిపిఓ మురళి,ఐదు మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు, సర్పంచ్‌లు, ఎపిఓలు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని జూనియర్ కళాశాల లెక్చర్లు,డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్లను క్రమబద్ధీకరించడాన్ని పాలమూరు యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకసంఘం స్వాగతిస్తుందని, రాష్ట్రంలోని 11యూనివర్సిటీల్లో పని చేసే ఒప్పంద అధ్యాపకులందరినీ క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం పాలమూరు యూనివర్సిటీలో సమావేశ మై అనంతరం నిరసన వ్యక్తం చేశారు. చాలిచాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్న తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని సంఘం అధ్యక్షుడు రవికుమార్ కోరారు. సమావేశంలో సుదర్శన్‌రెడ్డి, బి సురేశ్,పర్వతాలు, చంద్రశేఖర్. రామ్మోహన్,రవికాంత్,సిద్ధరామయ్య, అయేషాహష్మి,గురుస్వామి పాల్గొన్నారు.



## హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ..

**ధరూర్,మే 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని వైఎస్ఆర్ చౌక్‌లో మేడే సందర్భంగా సిఐటియు బజారు లారీ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా మండల అధ్యక్షుడు డిఆర్ విజయకుమార్ జెండావిష్కరణ చేసి మేడే శుభాకాంక్షలు తెలిపారు. డిఆర్ విజయకుమార్ మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన ఈ మేడే శ్రమను గౌరవిద్దాం శ్రమను గుర్తిద్దాం శ్రమైన జీవన సౌద కార్మికులు చాలా కష్టపడ్డారు.మీకృషి,అవిరామ ప్రయత్నాలు మాత్రమే దేశఅభివృద్ధికి సహాయపడతామని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్‌రెడ్డి, శ్యామ్ సీతారాములు, తిమ్మన్న, సిఐటియు, హమాలీలు, నర్సింలు, గోవిందు, దేవదాస్, రాజు, కృష్ణ, ప్రవీణ్, అంజి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలి...

**కల్వకుర్తి, మే 01 ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మరియు ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు చేపట్టిన నిరసన సమ్మె 4వ రోజు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా డివిజన్‌లోని 5 మండ లాల కార్యదర్శులు సమ్మెలో పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి మహబూబ్‌నగర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి నటువంటి నియామకాలు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, అలాగే పంచాయతీ కార్యదర్శులందరి కృషి వలనే దేశంలో ప్రకటించినటువంటి ఉత్తమ జాతీయ స్థాయి అవార్డులను తెలంగాణ రాష్ట్రం సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ పంచాయతీ కార్యదర్శులు మల్లేష్, ఫయాజ్,ఆంజనేయులు, స్వప్న, ఇందిరా, శ్రీలత తదితరులు ఉన్నారు.



## పేదల కడుపుకొడుతున్న కేంద్రం..

**- మేడే జెండావిష్కరణలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్తయ్య**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త :** 44కోడ్లు ఉంటే కేవలం నాలుగు చట్టాలుగా తీసుకొచ్చి కార్మికుల పొట్టకొట్టే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి తెలుగు సత్తయ్య తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సదర్భంగా జడ్చర్ల మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జెండావిష్కరణ చేశారు. కార్యక్రమానికి రైతుసంఘం రాష్ట్ర నాయకులు రాములు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పేదలపై అధిక భారం వేస్తూ, పేదరికం పెరుగుతున్నా, కరువు కాటకాలతో అల్లాడుతున్నా కనీసం చలనం లేదని పేర్కొన్నారు. ధరలు, నిరుద్యోగం, పెన్షన్, విద్యా ఆరోగ్య స్కీంలు, ఎత్తివేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారుచౌకగా అంబానీ, ఆదానీలకు అప్పజెబుతూ ప్రజలను ఇంకా ఆర్థికంగా పాతాళంలోకి తొక్కేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎండీ మున్నా, నాగరాజు, వసియాబేగం, లక్ష్మిదేవి, సరోజ,రమాదేవి, జోగుకృష్ణయ్య, సరస్వతీ,కల్పన, రాధిక, భాగ్యలక్ష్మి,ఫాతిమా పాల్గొన్నారు.

## అందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

**కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మిరవీందర్**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో సోమవారం నుంచి ఈనెల 9వరకు కంటి వెలుగు శిబిరం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మి తెలిపారు. ఈమేరకు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారం భించి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చినవారితో మాట్లాడారు. అందరికీ పరీక్షలు నిర్వహించి అద్దాలు మందులు అవసరం ఉన్నవారికి ఉచితంగా అందజేయాలని వైద్యులకు సూచించారు. కంటి వెలుగు లాంటి పథకం దేశంలోనే ఎక్కడా లేదని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుంకసారి రమేశ్, కోనేటీ పుష్పలత, ఉమాశంకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు దోరెపల్లి రవీందర్,టైగర్ నర్సింహులు,కోనేటి నర్సింహ, గుండు వెంకటేశ్,బాలమణి, మచ్చల శ్రీను, పరమటయ్య, బాబా, శివ, నరేశ్ పాల్గొన్నారు.



## క్రీడా సామాగ్రి అందజేత..

**మక్తల్,మే 1 ప్రభాతవార్త :** జిల్లా క్రీడల కార్యాలయంలో వేసవి శిక్షణ క్రీడల శిబిరాలు ప్రారంభం సందర్భంగా శిక్షణ శిక్షకులకు క్రీడా సామాగ్రిని జిల్లా క్రీడల అధికారి కృష్ణమాచారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో నెలరోజుల వరకు 10 శిక్షణ తరగతులను నిష్ణాతులైన శిక్షకులచే 14 సంవత్సరాలలోపు ఉన్న బాల బాలికలకు క్రమశిక్షణా క్రీడా శిక్షణా తరగతులను నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యోగా శిక్షకుడు సురేష్ విద్యార్థినిలకు యోగా శిక్షణ తరగతుల నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి రిటైర్డ్ పిఇటి గోపాలం, రాజు, రమణ, సాయినాథ్, వెంకటప్ప, బాలరాజు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులను నిలబెట్టుకోవాలి

**సిఐటియు జిల్లా కో కన్వీనర్ జి. వెంకట్రాంరెడ్డి**

**మక్తల్,మే 1 ప్రభాతవార్త :** 138వ మేడేను పురస్కరించుకుని మక్తల్ మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా విష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయ కుడు జాకీర్ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కో కన్వీనర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కేంద్ర,ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు ఐక్య పోరాటం ద్వారా తిప్పికొట్టాలని పిలువునిచ్చారు. కేంద్రంలోని నరెంద్రమోడీ ప్రభుత్వం కార్పోరేటర్లకు అనుకూలంగా విధానాలను రూపొందిస్తూ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచుతూ కనీస వేతనాన్ని రూ.178లు ఉండాలని స్వతంత్రం పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక అనుకూల చట్టాలను, లేబర్ కోడ్‌లను తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రామ్‌రెడ్డి,మిషన్ భగీరథ యూనియన్ జిల్లా నాయకులు శ్రీనివాస్, నారాయణ పాల్గొన్నారు.



# శ్రమజీవులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు:మున్సిపల్ చైర్మన్

**కల్వకుర్తి,మే01,ప్రభాతవార్త:** శ్రమను గౌరవిద్దాం... శ్రమను గుర్తించుదాం. శ్రమనే ఆయుధంగా మలుచుకుందాం... అనే భావన ద్వారా మే మొదటి రోజును ప్రపంచ కార్మికుల దినోత్సవంగా వెలువడిందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటి కార్యాలయ ఆవరణలో మే డే కార్మికుల దినోత్సవ వేడుకల్లో భాగంగా మున్సిపల్ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ కార్మికుల జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక,కర్షక, శ్రమజీవులందరికి మే డే శుభాకాంక్షలు తెలియాజేశారు. దేశాభివృద్ధిని పెంపొందించేందుకు అనునిత్యం స్వేదం చిందిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థను భుజాన మోస్తున్న కార్మికుల పక్షాన నిలబడుతామన్నారు. కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వారికి వెన్నుదన్నుగా చేదోడు వాదోడుగా నిలుస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు. హైదరాబాద్ చౌరస్తాలో లేబర్ అడ్డాను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు. పాలమూరు చౌరస్తాలో అచల పక్షం ఆధ్వర్యంలో మే డేను పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, నాయకులు కిశోర్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పరుశరాములు, కల్వకుర్తి అధ్యక్షులు మబ్బు శ్రీను, ఉపాధ్యక్షులు పెద్ధులు, రమేష్, అర్జున్, చంద్రయ్య, మున్సిపల్ సిబ్బంది శివ, మధు,నాయుడు తదితరులు ఉన్నారు.

**విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలు..**

కల్వకుర్తి పట్టణంలో సోమవారం విద్యుత్ కార్మిక సంఘం 1104 ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



కల్వకుర్తిలో లేబర్ అడ్డాను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యం



సమావేశంలో మాట్లాడుతున్న బృంగి ఆనంద్‌కుమార్

ఈ సందర్భంగా విద్యుత్ కార్యాలయ ఆవరణలో కార్మిక యూనియన్ జెండావిష్కరణ చేసి కార్మికుల హక్కులను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాంచందర్‌నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, డివిజన్ సభ్యులు తిరుపతయ్య,నర్సి రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, షాబుద్ధిన్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్,రాజశేఖర్, పర్వతాలు, శ్రీనివాసులు, తిరుపతయ్య, బంగారి తదితరులు ఉన్నారు.

**కార్మికుల హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి...**

**కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్**

కార్మికుల అమరుల త్యాగ ఫలితంగా సాధించుకున్న హక్కుల కోసం ఎంతో మంది కార్మికులు వారి ప్రాణాలను పణంగా పెట్టి హక్కులను సాధించుకున్న ఘనత కార్మికులదని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. సోమవారం మే డే సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు 137వ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు వారి వారి హక్కుల కోసం పోరాడాలని సూచించారు. కార్మికుల పక్షాన మీ వెన్నంటి ఎల్లప్పుడు ఉంటానని, మీకు ఎప్పుడు ఆపద వచ్చిన నా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....** కల్వకుర్తి మున్సిపాలిటి కార్మికులకు ఎలక్ట్రిషన్ వర్కర్స్ ప్లంబర్ వర్కర్స్, మేస్త్రీలందరికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మే డే జెండా ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపి కార్మికులను సన్మా నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్ గౌడ్, శేఖర్, బాలరా జు, సైదులుయాదవ్, పాండు, కరణ్, కార్మికులు విజయ్, లింగం, బాలయ్య, శ్రీను, అనసూయ, రాములమ్మ, రాములు, రమేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి...

**ప్రిన్సిపాల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 01 ప్రభాతవార్త:** స్త్రీ పురుష లింగ భేదం లేకుండా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రిన్సిపాల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు అన్నారు. చట్టం దృష్టిలో అందరు సమానులేనని, కార్మికులు 8 గంటల సమాన పనికి సమాన వేతనం పొందటానికి స్త్రీ పురుష బేధబావం లేదన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో ఆవరణలో కార్మికులకు లీగల్ సర్వీసెస్ అథారిటి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కార్మి కులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ప్రతి శనివారం ఉచితంగా న్యాయ సేవలు అందిస్తున్నామని, సంవత్సరం ఆదాయ రూ.1లక్షకు తక్కువ ఉన్న ప్రతి ఒక్కరికి తమ హక్కులను కాపాడుకొనుటకు ఎలాంటి సమస్య ఉన్న లీగల్ సర్వీసెస్ అథారిటిని సంప్రదించి ఉచిత న్యాయాన్ని పొందాలని సూచిం చారు. సమావేశంలో ఎజీపీ శ్యాంసుందర్, మధుసూదన్‌రావు, ఎస్ఎల్‌పీపీ తిరుపతయ్య, మాధవ, లక్ష్మణ్, శ్రీరాం ఆర్య, డిపో మేనేజర్ ధరం సింగ్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, న్యాయవాదులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

## గ్రామగ్రామాన ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం..

**గండీడ్,మే 1 ప్రభాతవార్త :** మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలు మేడే సందర్భంగా గండీడ్ కొమిరెడ్డిపల్లి సల్కర్‌పేట, బల్సురుగొండ, పగిడియాల్, వెన్నచేడ్ గ్రామాలలో జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు గుండాల చెన్నప్ప, మహబూబ్‌నగర్ జిల్లా సిఐటియు నాయకులు గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పకీరయ్య, కొమిరెడ్డిపల్లి, స్థానిక సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, చంద్రకళ నరేష్, గండీడ్ ఎంపిటిసి సిహెచ్ బాలయ్య, సల్కర్‌పేట సర్పంచ్ జితెందర్‌రెడ్డి, మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు కె. వెంకటేశం, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ జి. లక్ష్మినారాయణ, వెన్నచేడ్ సర్పంచ్ పుల్లారెడ్డి, ఎంపిటిసి రేణుక, దశరథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కెఎం నారాయణ, సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బోరు కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎం. ఆశన్న, సల్కర్‌పేట, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెఎం నారాయణ, సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం నర్సింలు, మహబూబ్‌నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం నర్సింలు, మహబూబ్‌నగర్ జిల్లా అంబేర్కర్ సంఘ అధ్యక్షులు బోరు కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎ. ఆశన్న, సల్కర్‌పేట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆశిరెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రచార కార్యదర్శి పగిడియాల్ శంకర్, గండి రామచంద్రారెడ్డి, సల్కర్‌పేట మాజీ సర్పంచ్ డివిషన్న, బి. వెంకటయ్య, సిఐటియు భీమయ్య,కెవిపిఎస్ మండల నాయకులు, మహెందర్‌రెడ్డి, డి.రాములు, బల్సురగొండ రాములు, విలేఖరి వెంకటయ్య, గ్రామ అధ్యక్షులు కె. కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను గాలికి వదిలిన బీఆర్ఎస్..

**- ర్యాలీ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు - డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త :** నిరుద్యోగులను బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా నిరసన ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రేవంత్‌రెడ్డి సొంత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలు, 2పార్లమెంట్ స్థానాలు గెలిసి కానుకగా ఇస్తామన్నారు. బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన నిరసన ర్యాలీకి వేలాదిగా తరలిరావడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. కాంగ్రెస్ శ్రేణులు, యువకులు, విద్యార్థులు,పోలీసులు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి,బెనహర్, లక్ష్మణ్‌యాదవ్, సాయిబాబా,రాములు యాదవ్,ఫక్రుద్దీన్ , నాగరాజు పాల్గొన్నారు.

## పేద బ్రాహ్మణులకు ప్రభుత్వమే సాయం అందించాలి..

**వనపర్తి టౌన్,మే 01 ప్రభాతవార్త:** పేద బ్రాహ్మణులకు ప్రభుత్వమే సాయం అందించాలని అచలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం పాన్‌గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షునిగా అశోక్ గౌడ్ ను నియమించే క్రమంలో గ్రామ శివాలయాన్ని దర్శించుకున్న అచల పక్ష నాయకులు అక్కడున్న పూజారి పరిస్థితిని చూసి చలించి పోయారు. వారు చెప్పే పరిస్థితిని బట్టి చూస్తే పేద బ్రాహ్మణులు ఎలా బ్రతుకుతున్నారని అనిపించింది. ఈ సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ పేద బ్రాహ్మణులకు ప్రభుత్వమే సాయం అందించాలని అన్నారు. బ్రాహ్మణులందరు ఒకపూట భోజనంతో ప్రతిరోజు పస్తులు ఉంటున్నారని వెంటనే వారికి రూ.15వేల నుండి20వేల వరకు జీతబత్యాలు ఇవ్వాలని కోరారు. ఊర్లల్లో దాతలు ఇచ్చిన భూమిని చేసుకోలేక, పెట్టుబడి లేక, రాబడి రాక ప్రభుత్వం ఇచ్చే రూ.6వేలులో రూ.2వేలు గుడి కంకెర్యాలకు సరిపోక ఇచ్చే రూ.6వేలు వాటికే సరిపోతున్నాయని, వారికి భక్తులు ఇచ్చే చిల్లరతో బ్రతలేక విలవిలలాడుతున్నారని అన్నారు. ఒక కుటుంబం గడవాలంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో రూ.25వేలు లేక బ్రతకలేరని, ప్రభుత్వం ఆలోచించి వెంటనే వీరికి రూ.15వేల నుండి రూ.20 వేల వరకు జీతాలు చెల్లించాలి తెలిపారు. దీనీపై మంత్రి నిరంజన్ రెడ్డి మిగతా అధికారులు చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకటేష్, జానంపేట రాములు, పొట్టినేని గోపాలకృష్ణ, ఆలయ పూజారి శ్రీనివాసులు, సీపీఎం నాయకులు సూర్యవంశం రాము, వెంకటనారాయణ, రాములు, అశోక్, మహిళలు ఉన్నారు.

## పెట్టుబడిదారి విధానంపై జరిగిన మొదటి తిరుగుబాటు మేడే..

**సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**

**వనపర్తి టౌన్,మే 01 ప్రభాతవార్త:** సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మేడే సందర్భంగా పార్టీ కార్యాలయం పై సీపీఎం పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడి దారీ విధానంపై జరిగిన మొదటి తిరుగుబాటు మేడే, ప్రపంచ వ్యాప్తంగా జరిగిన మేడే నిరసనలు, కార్మికవర్గ పోరాట సిద్దాంతాన్ని పదును పెట్టాయని అన్నారు. కారల్ మార్క్స్ కమ్యూనిస్టు ప్రణాళిక లో చెప్పిన ప్రపంచ కార్మికులారా ఐక్యం కండి నినాదంగా రూపొందిందని అన్నారు. వర్గ పోరాట సిద్దాంతాన్ని పదును పెట్టి దేశ పరిస్థితులకు అన్వయించి మన దేశంలో సోషలిజాన్ని సాధించడానికి కృషి చేయడమే నేటి మన మేడే కర్తవ్యమని అన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని అన్నారు. కరోనా తరువాత అనేక మంది కార్మికులు ఉపాధికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే దేశం ఒకే మతం పేరుతో బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని, మనవాదాన్ని బీజేపీ పెంచి పోషిస్తుందని అన్నారు. మనువాదం నశించాలని, మనువాదానిరి వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజలందరు కలిసిరావాలని అన్నారు. రాబోయే కాలంలో భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు, కార్మికుల సంక్షేమ కోసం, కార్మిక చట్టాల రక్షణ కోసం దేశంలో నిరుద్యోగం కోసం ఉద్యమాలు, పోరాటాలు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చన్న, చుక్క పెంటయ్య వినయ్, ఉమ, సువర్ణ, బీసన్న, రాజశేఖర్, బాబు, సాయిలీల, రాము, తదితరులు ఉన్నారు.



మే డే సంబరాలు జరుపుకుంటున్న సీపీఎం పార్టీ నాయకులు

## పెద్ద ధన్వాడ సర్పంచ్ నల్లబోతుల మార్థమ్మకు నివాళి అర్పించిన బిఆర్ఎస్ యువజన నాయకులు

**గద్వాల ప్రతినిధి,మే1 ప్రభాతవార్త:** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ సర్పంచ్ నల్లబోతుల మార్థమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి వారి కుమారులు రాజోలి మండల ఎంపిపి మరియమ్మ, నతానియేల్‌కు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట ప్రభాకర్, దేవరాజు, సంపత్, కార్తీక్, సునిల్, అంజన్న, బీసన్న, పురుషోత్తం, విజయ్ ఉన్నారు.

## కార్మిక దినోత్సవం వేడుకలు..

**కెటిదొడ్డి,మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలో కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం నందిన్నె గ్రామంలో మేడే కార్మికుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమరాయుడు, మండల యూత్ అధ్యక్షుడు మహాదేవ్, సప్లయ్ ఆంజనేయులు, రంగారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రారంభం..

**ఉట్కూర్,మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఓబులాపూర్ గ్రామంలో కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జడ్పీటిసి అశోక్‌గౌడ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కంటి పరీక్ష చేసి వాళ్లకు సరైన అద్దాలను ఇస్తారని ప్రజలందరు చూయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ డా. భవాని, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, మంజుల, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పర్యవేక్షకులు నరసింహులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యశాలను పరిశీలించిన పిఓఎన్సిడి సౌభాగ్యలక్ష్మి



**ఉట్కూర్,మే 1 ప్రభాతవార్త :** ఉట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పిఓఎన్సిడి అధికారిని డా. సౌభాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు.ఇందులో భాగంగా 30సంవత్సరాల యవస్సు ఉన్నవారం దరికి ఎన్‌సిడి స్క్రీనింగ్ చేయాలని, నిర్ధారిత రోగులకు చికిత్స సరైన విధంగా అంతున్నాయా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డా.హబీబ్ ఎన్‌సిడి,స్టాఫ్‌నర్సు రాజశ్రీ పాల్గొన్నారు.

## సమస్తపూర్ గ్రామ శివారులో చెక్‌పోస్టు ఏర్పాటు..

**ఉట్కూర్,మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సమస్తపూర్ గ్రామ శివారులో కర్ణాటక నుండి అక్రమంగా వరిధాన్యం వస్తుందని దీనికోసం చెక్‌పోస్టును ఏర్పాటు చేస్తున్నామని ఏఎ గణేష్‌రెడ్డి, సిఐ సీతయ్య, ఎస్సై రాములు తెలిపారు. కర్ణాటక నుంచి వచ్చే వరిధాన్యం వల్ల తెలంగాణ ప్రజలు చాలా నష్టపోతున్నారని దానికోసం చెక్‌పోస్టును ఏర్పాటు చేశామని తెలిపారు.

## శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూల్చివేత



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సి పాలిటీ పరిధిలోని 20వ వార్డులో ఎస్‌వీపీ నగర్‌లో శిథిలావస్థలో ఉన్న ఇంటిని అధికారాలు సోమవారం కూల్చివేశారు. శిథిలావస్థలో ఉన్న ఇంటి చుట్టపక్కల వారు పాములు, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని తెలుపడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మిరవీందర్ పరిశీలించారు. ఇంటి యజమానులతో మాట్లాడి అధికారులతో ఇంటిని కూల్చివేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుంకసారి రమేశ్, ఉమాశంకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రవీందర్,టైగర్ నర్సింహులు,కోనేటి నర్సింహ,గుండు వెంకటేశ్,బాలమణి ,తదితరులు పాల్గొన్నారు.

## మేడే ను ఘనంగా నిర్వహించిన హమాలీ కార్మికులు..

**వనపర్తి రూరల్,మే 01 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో మేడే సందర్భంగా హమాలీ సంఘం నాయకులు, కార్మికులు ఎర్రజెండా ఎగురవేసి మేడే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండన్న, కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గౌడ కుటుంబాలకు ప్రభుత్వం బాసటగా నిలవాలి

◆ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌గౌడ్

**వనపర్తి ప్రతినిధి,మే 1 ప్రభాతవార్త:** గౌడ కుటుంబాలకుప్రభుత్వం బాసటగా నిలవాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌కు వివిధ మండలాలు, పట్టణం నుంచి వచ్చిన గౌడ సంక్షేమం కోసం సహజ సిద్ధమైన తాటి, ఈతవనాలను ప్రతి చోట పెంచి వాటి ద్వారా కల్లు విక్రయాల కోసం వృత్తిపై ఆధారపడిన టీఎఫ్ టి/సహకార సంఘం సభ్యులకు ఈత చెట్లు, తాటి చెట్లను ప్రభుత్వం ఉచిత మొక్కలను ఇవ్వాలని మెమోరాండం ద్వారా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ వృత్తుల వారికి ఆర్థిక అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న సందర్భంలో కల్లు గీత కార్మికుల కోసం కూడా ప్రతి గ్రామాల్లో ఈతవనం, తాటి వనం నాణ్యమైన మొక్కలను పెంచి గ్రామాల్లో నర్సరీల ద్వారా ప్రభుత్వ స్థలాలో మొక్కలు పెంచుకోవడానికి అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేడు రాష్ట్రంలో నీటి వనరుల శాతం ఎక్కువ కావటం వలన వ్యవసాయం సాగు విధానంలో ఎన్నో మార్పులు రావడంతో గతంలో ఉన్న ఈత, తాటి వనం నాణ్యమైన మొక్కలను పెంచి



కలెక్టర్‌కి వినతిపత్రం అందిస్తున్న గౌడ సంఘం నాయకులు

ప్రతి గ్రామాల్లో నర్సరీల ద్వారా ప్రభుత్వ ఆస్థుల్లో మొక్కలు పెంచడానికి అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. నేడు రాష్ట్రంలో నీటి వనరుల శాతంఎక్కువ కావడం వలన వ్యవసాయం సాగు విధానంలో ఎన్నో మార్పులు రావడంతో గతంలో ఉన్న ఈత, తాటి, వనాళ్ల రైతులు తీసివేసి పంటలు సాగు చేస్తున్న విదానంలో గౌడ కుటుంబాలకు సరైన చెట్లు లేక సుదూర ప్రాంతాల నుండి కల్లు దిగుమతులు చేసుకోవాలంటే ఇబ్బందులు ఉండడంతో ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్కడ ప్రాంతంలోనే చెట్లను అధికంగా పెంచి భవిష్యత్తు తరాలకు గౌడన్న కుటుంబాలకు బాసటగా నిలవాలని కలెక్టర్ కి ఇచ్చిన విన్నపంలో వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం కన్వీనర్ ఇ.సురేష్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు అక్కి జనార్దన్ గౌడ్, జిల్లా కన్వీనర్ పలుస కృపానందుగౌడ్, బండారు నరేందర్‌గౌడ్, జిల్లాకార్యదర్శి ఆర్.రామచంద్రయ్యగౌడ్, జిల్లా సాంస్కృతిక అధ్యక్షుడు పలుస శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శులు లింగం గౌడ్, ఆంజనేయులుగౌడ్, నరసింహగౌడ్, గౌడ యువసేన జిల్లా కార్యదర్శులు బండారు నరేందర్‌గౌడ్, సురేష్‌గౌడ్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు,కౌన్సిలర్ జయసుధ మధుసూధన్‌గౌడ్,నాయకులు వనపర్తి గీత పారిశ్రామిక సహకారసంఘం అధ్యక్షుడు అక్కల రామస్వామి గౌడ్, సభ్యులు కృష్ణయ్య గౌడ్, బాల ఆంజనేయులు గౌడ్, వెంకటయ్య గౌడ్, మాస గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు కార్యదర్శి రమేష్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, అనిల్ కుమార్, రాములు, శేఖర్, నరేందర్ తదితరులు ఉన్నారు.

## ఉట్కూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎం. రమేష్

**ఉట్కూర్,మే 1 ప్రభాతవార్త:** ఉట్కూర్ నూతన ఎస్‌హెచ్‌ఓగా ఎస్సై ఎం. రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను ఇంతకుముందు జిల్లా ఎస్పీ కార్యాలయం వీఆర్ నుండి బదిలీపై ఉట్కూర్‌కు వెళ్లారు. ఇంతకు ముందు ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై రాములు నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. నూతన ఎస్సై రమేష్ ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్ర తలు పరిరక్షిస్తూ ఎలాంటి సమస్యలు లేకుండా విధులు నిర్వర్తించాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే అందరికి సమన్యాయం అందిస్తూ, బాధితులు తీసుకొచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం, భద్రత భరోసా కల్పించాలని సూచించారు.



నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రమేష్

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జడ్పీటిసి

**అడ్డాకుల,మే 1 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన టంకరి గొల్ల భీమయ్య సతీమణి స్వర్గీయ టంకరి జములమ్మ (48) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మరణించారు. గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న అడ్డాకుల మండల జడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి మృతురాలు కుటుంబానికి చేరుకుని స్వర్గీయ టంకరి జమ్ములమ్మ పార్థీవదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కీ.శే జమ్ములమ్మ భర్త టంకరి భీమయ్య రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్న జడ్పీటిసి వారి కుమార్తె వివాహానికి తనవంతు ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల సింగిల్ విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి,ఎంపిటిసి రంగన్నగౌడ్, సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికేట్స్ అందజేస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,మే 01 ప్రభాతవార్త:** మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పట్టణ బైక్ మెకానిక్ అసోసియేషన్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున స్థానిక ఏరియా ఆసుపత్రిలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల ఐక్యత ఏకం కావాలని, తమ తమ హక్కులను సాధించుకోవడానికి కార్మికులంతా ఏకంగా పోరాడాలని బీఆర్ఎస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్చి డైరెక్టర్ విజయ్ సింగం, తిరుమల్, సత్యం పాల్గొన్నారు.

## వీఓఎల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలి

**వెల్దండ,మే 01 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను చైతన్య పరుస్తూ విధులు నిర్వహిస్తున్న ఐకేపీ వీఓఎల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గత 15 రోజులుగా వీఓఎలు తమ న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దీక్షలు చేపట్టారు. సోమవారం దీక్షా శిబిరాన్ని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందాలంటే వీఓఎలు ముఖ్యమైన పాత్ర వహిస్తారని, కనీస వేతనం రూ.30 వేలు అందించి హామీ మేరకు ఉద్యోగ భద్రత కల్పించి ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వీఓఎల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వైఎస్సార్ టీపీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, నరేష్ గౌడ్,రాకేష్‌రెడ్డి,పవన్,వెంకట్‌సాయి,మధు, వీఓఎలు మహిపాల్, జంగమ్మ, వసంత, అల్లాజీ, జహేదాతో పాటు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి

# పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**సీఎం సహాయనిధిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం.అబ్రహం**

**ఉండవెల్లి,మే 01 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అలంపూర్ ఎమ్మెల్యే డా.వి.ఎం.అబ్రహం అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల పరిధిలోని 34 గ్రామాల లబ్దిదారులకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.18,55,500లక్షల చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వెలుగులు నింపుతుందని, ఆపదలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆపద్బాందవుడిగా ఆదుకుంటుందని అన్నారు. మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం చెక్కు ఆసరాగా నిలుస్తుందని, బాదితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, లబ్దిదారులు, తదితరులు ఉన్నారు.



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

# ప్రతి కార్మికునిలో మేడే స్ఫూర్తి రగలాలి..

**పాలకులు కార్మికుల హక్కులను హరిస్తే గుణపాఠం తప్పదు : సీఐటీయు మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు**

**ఉండవెల్లి,మే 01 ప్రభాతవార్త:** 137వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సోమవారం సీఐటీయు ఎర్రజెండాను ఎరుగవేసి ఘనంగా మేడే ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆటో రిక్ష కార్మిక సంఘం దగ్గర మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 137 సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న 8గంటల పని దినాలను రద్దు చేస్తూ, కార్మిక హక్కులను కాలరాస్తూ శ్రమజీవులను మోసం చేస్తున్నారని విమర్శించారు. పాలకులు కార్మికుల హక్కులను హరిస్తే తగిన గుణపాఠం చెబుతామని, కార్మికులకు మేడే స్ఫూర్తిని నరనరాన రగలాలని, అంతరాలు దోపిడి లేనటువంటి సమాజం కోసం అనునిత్యం పోరాడుతూనే ఉంటామని ఉద్ఘాటించారు. ఆటో,రిక్ష,హమాలీ తదితర రూ.50 కోట్ల అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, యాజమాన్యాలతో బేరసారాల చట్టం, కనీస వేతనాల చట్టం ప్రమాద నష్ట పరిహారం చట్టం సంఘాలు పెట్టుకొనే హక్కు, వేతనాల చెల్లింపు చట్టం, అదనపు వేతనం, వారాంతపు సెలవు ఇలా అనేక కార్మిక శ్రేయస్సు కోసం తీసుకువచ్చిన చట్టాలను నేడు ప్రభుత్వం రద్దు చేసి కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. బూర్జువా రాజకీయ పార్టీలు మేడే ను తమ రాజకీయ గుర్తింపు కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నాయని, ఎక్కడ కార్మికుల హక్కుల కోసం మాత్రం పోరాటన చేయలేదని, కావున సీఐటీయు నాయకులు కార్మికులకు బీజేపీ చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ కమ్యూనిస్టుల ద్వారా మాత్రమే కార్మికుల హక్కు లు కాపాడబడతాయని అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి ఆడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు అన్న కారల్‌మార్క్స్ స్ఫూర్తి పిలుపును ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీపీఎం నాగరాజు, మద్దిలేటి, హమాలీ సంఘం అధ్యక్షుడు వెంకటరాములు, సుంకన్న, వెంకట్, శ్రీను, మద్దిలేటి, రాముడు, నాగ రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయు నాయకులు

# గ్రామ పంచాయతీ సెక్రెటరీలను రెగ్యులర్ చేయాలి

● కోటకొండ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి

**నారాయణపేట ప్రతినిధి,మే 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా కోటకొండ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేస్తూ గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్మిక వర్గం గ్రామ సర్పంచ్,కో ఆప్షన్ మెంబర్ ప్రగతిశీల యువజన సంఘం గ్రామ యువకులు, గ్రామ ప్రజలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రానికి అవార్డులు రావడంలో ప్రధాన పాత్ర పోషించిన గ్రామ పంచాయతీ సెక్రెటరీలు వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్న దానికి నిరసనగా సెక్రెటరీలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేస్తూ నిరసన కార్యక్రమం తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా పార్టీ గ్రామ పార్టీ నాయకులు హాజి, ఎదురింటి రాములు, మాజీ ఎంపిటిసి సరళ, ఎ. లక్ష్మి, కె.నాగమణి, వెంకటమ్మ, భీమేష్, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సలీం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇస్మాయిల్, కృష్ణ, హనుమంతు, రామచందర్, అశోక్, ఎస్. రాము, రాఘవేంద్ర, అబ్దుల్ రెహ్మాన్, కారోబార్ నరసింహ, గ్రామ పంచాయతీ వర్కర్స్ కిష్టప్ప, సాయిలు, అంజిలప్ప, చంద్రప్ప, కాజమ్మ, భారతమ్మ, మహిళలు, గ్రామ యువకులు పాల్గొని మద్దతు తెలిపారు.



గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన దృశ్యం

# మృతురాలి కుటుంబానికి ఎంపీపీ మేఘారెడ్డి ఆర్థిక సాయం

**పెద్దమందడి,మే 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్లకానాపురం గ్రామ పరిధిలోని నాగులకుంట తాండాకు చెందిన పి.మంగమ్మ అనే గర్భిణీ స్త్రీ, తాండాకు రోడ్డు సౌకర్యం లేనందున అంబులెన్స్ రాకపోవడంతో ఆసుపత్రికి తీసుకెళ్లడం ఆలస్యం అయింది. డాక్టర్లు ప్రయత్నం చేయగా కడుపులో ఉన్న పిల్లను బతికించగలిగారు కానీ తల్లి చనిపోవడం జరిగింది. ఈమె చావుకు ప్రభుత్వమే కారణమని, తాండాకు సరైన రోడ్డు మార్గం ఏర్పాటు చేయకపోగా రవాణా సౌకర్యం లేకపోవడంతో మహిళ చనిపోయిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని మండల ఎంపీపీ మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన తీవ్ర దిగ్భ్రాంతి చెంది సంతాపం తెలుపుతూ ఆమె కుటుంబ సభ్యులకు దహన సంస్కరణ నిమిత్తం టీఎంఆర్ యువసేన నాయకులు ఎంపీటీసీ దామోదర్, మాజీ సర్పంచ్ చింతకాయల వెంకటేష్ లు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ రామ్‌సింగ్, స్థానిక వార్డు సభ్యుడు కృష్ణ, వెంకటరాములు, పిడుగు మహేష్‌లు ఉన్నారు.



మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న టీఎంఆర్ యువసేన నాయకులు

## హమాలీల సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలి

● రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**వీపనగండ్ల,మే 01 ప్రభాతవార్త:** సీఐటీయు ఆధ్వర్యంలో హమాలీలు మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేసిన అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల్‌రెడ్డి మాట్లాడుతూ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎంతోమంది కార్మికుల పోరాట ఫలితంగానే పని గంటలు 8గంటలుగా చేశారు, కానీ మళ్లీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటీల పేరుతో శ్రామికులకు ఎక్కువ పని గంటలు శ్రయ చేయించుకుంటున్నారని అన్నారు. దీనికి వ్యతిరేకంగా పోరాడే సమయం ఆసన్నమైందని అన్నారు. అలాగే అన్ని సంఘాలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసినట్టుగా హమాలీలకు కూడా సంక్షేమ సంఘం ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## కార్మికుల సంక్షేమానికి రావుల అండ..

**వనపర్తి టౌన్,మే01 ప్రభాతవార్త:** కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్మిక టీఎన్ టీయుసీ అధ్యక్షుడు కొత్త గొల్ల శంకర్ జెండావిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ అధ్యక్షుడు బి.రాములు, రాష్ట్ర నాయకులు టి.మోపతయ్య, పి.సుధాకర్ నాయుడు, నందిమల్ల శారద, ఎ,వెంకటయ్య యాదవ్, నందిమల్ల అశోక్, ఎ.రవి యాదవ్ లు పాల్గొని మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలో మొదటి నుంచి కార్మికుల సంక్షేమం కోసం రావుల చంద్రశేఖర్ రెడ్డి కృషి చేశారని, ప్రతి కార్మిక సంఘానికి, కార్మిక భవనాలు నిర్మించారని, కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇప్పించి వారి శ్రేయస్సు కోసం కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి గౌస్.నందిమల్ల రమేష్,వహీద్, చిన్నయ్య యాదవ్, కాగితాల లక్ష్మన్న, హోటల్ బలరాం,డి,బాలరాజు, ఖాదర్, ఎం.బాలు నాయుడు, బొల్లి చంద్రశేఖర్, రాజే మేస్త్రీ, ఫారుఖ్ లు పాల్గొన్నారు.



# ఘనంగా మేడే వేడుకలు



మేడే వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,మే 1 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జమ్మిచేడు బస్టాండ్ సెంటర్ దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో కార్మికులు పోరాడి 8 గంటల పనిదినాలు కార్మిక హక్కులు సాధించుకున్న రోజుగా శ్రామికులు, కార్మికులు ప్రపంచ వ్యాప్తంగా మేడే ఉత్సవగా నిర్వహిస్తున్నారు. శ్రమ దోపిడి అదనపు విలువ యజమానులు కార్మికులు ఎక్కువ గంటలు పని చేయించి బానిసలుగా చేసుకుని సంపద అనుభవిస్తూ వచ్చారు. దోపిడికి వ్యతిరేకంగా వర్గ పోరాటాలు నిర్వహించి కార్మికుల హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర ప్రభుత్వం 44 లేబర్ కోడ్‌ను ఎత్తివేస్తూ కార్మికులను ఎక్కుగంటలు పని చేయించుకుంటూ శ్రమ దోపిడికి గురిచేస్తూ కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తుందన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణ ఇతర రంగ కార్మికులు మేడే ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, పరశురాముడు, రాజు, రమేష్, దవులు ప్రేమరాజు,శ్రీకాంత్,పరశురామ్,బీసన్న, సుధాకర్, ఇమ్మానియేల్, కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ వద్ద ఐఎన్‌టీయూసీ జెండావిష్కరణ చేస్తున్న నాయకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రాములుయాదవ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ ఎదుట యూనియన్ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆటో యూనియన్ ప్రతినిధులు చౌరస్తా నుంచి డీఈవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ కార్మికుల భద్రత కోసం ప్రభుత్వాలు మరింత కృషి చేయాలని కోరారు. ఆటో కార్మిక సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎండీ బాబుమియా,ఆసిఫ్,నాగేష్‌లక్ష్మిశెట్టి, శ్రీనివాసులు,ఫజల్,రాజు,వెంకటేష్, రమేశ్, నర్సింహులు పాల్గొన్నారు.



మేడే సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

**వనపర్తి టౌన్,మే 01 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో పట్టణంలోని అన్ని కార్మిక సంఘాల కార్మికులను ఏకం చేసి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్, గ్రంధాలయ ఛైర్మెన్ బి.లక్ష్మయ్య, మార్కెట్ డైరెక్టర్ విజయ్, కౌన్సిలర్లు మంగళం తిరుమల్, నాగన్న, శివ గౌడ్, రహీం, కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకుడు మాట్లాడుతూ కార్మికుల హక్కు కోసం బీఆర్ఎస్ పార్టీ కార్మికులు వెంటే ఉంటుందని తెలిపారు. కార్మికుల ఐక్యతతో తమ హక్కులను సాధించుకోవాలని రోజు 8గంటలకంటే పని ఎక్కువ చేయకుండా ఎక్కడ జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కార్మిక సంఘం నేతలదేనని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను బీఆర్ఎస్ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యవంశం గిరి, వెంకటయ్య, సత్యం, రాజు, పల వీరలక్ష్మీ, నాగమ్మ, తదితరులు ఉన్నారు.



**టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో:** మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జెండాను సీనియర్ నాయకులు ఆర్.రామన్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య లు మాట్లాడుతూ చికాగోలో పని గంటలు తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, వెట్టిచాకిరికి విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు నిర్వహించిన పోరాటంలో అశువులు బాసిన కార్మికులకు నివాళి అర్పించారు. కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల పండుగ మేడే అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు హమీద్, బి.వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, సూరయ్య, ఎ.వెంకటేష్, ఎస్.వెంకటయ్య, నిరంజన్ గౌడ్, డి.రాములు, జి.మధు, తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల,మే 01 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సీపీఎం, సీఐటీయు పార్టీల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఎం పార్టీ జెండాను గ్రామ కన్వీనర్ సీహెచ్ వెంకటయ్య, సీఐటీయు జెండాను భగత్‌సింగ్ హమాలీ సంఘం అధ్యక్షుడు రాముడు ఎగురవేశారు. మేడే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మండల కార్యదర్శి బాల్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్మికుల నెత్తుటి మడుగులో పుట్టిన జెండా ఎర్రజెండా అని అన్నారు. ఎర్రజెండా ఎప్పటికి పేదల పక్షాన పోరాడుతూ వారి సమస్యలపై ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులుమురళి,శాఖ కార్యదర్శులు ఆశన్న, వెంకటేష్‌గౌడ్, సీనియర్ నాయకులు బాలస్వామి, పార్టీ నాయకులు రాముడు, రామన్ గౌడ్,వెంకటన్నగౌడ్, వెంకటేష్,నాగేష్, రామకృష్ణ, నవీన్, తిరుపతయ్య, నరసింహ,హమాలీ సంఘంసభ్యులు మీసాలశ్రీను, ఈశ్వరన్న, కృష్ణయ్య, నారాయణ, తదితరులు ఉన్నారు.



## దైవా కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదం

### -ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



భీరప్ప ఉత్సవాల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, మే 01 ప్రభాతవార్త:** దైవాధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహద పడుతాయని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప ఉత్సవాలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవా మార్గాన్ని అనుసరిస్తే కుటుంబంలో, సమాజంలో సుఖ సంతోషాలు విరజిల్లుతాయన్నారు. ఆధ్యాత్మికచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నేత బృంగి ఆనంద్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్, తిరుగుడు రాజు, సర్పంచ్ కొంగళ్ల జయమ్మ,ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, వార్డు సభ్యులు పడకంటి వెంకటేష్, హరికిషన్‌నాయక్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## ఐక్యతతోనే కార్మికుల హక్కుల సాధన



మే డే జెండావిష్కరణ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 01, ప్రభాతవార్త:** కార్మికుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతోందని 1104 కార్మిక యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాంచందర్‌నాయక్, మండల అధ్యక్షులు విజయేందర్‌లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాంచందర్‌నాయక్, మండల అధ్యక్షులు విజయేందర్‌లు, జాతీయ రహదారిపై సీఐటీయూ జిల్లా నాయకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జెండా విష్కరణ గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల చట్టాలను బలోపేతం చేసి కార్మికులకు ఇన్సూరెన్స్, వైద్య సేవలు అందేలా చూడాలని, పరిశ్రమల్లో వేతనాలు పెంచాలన్నారు. మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటేనే హక్కులను సాధించు కోవచ్చునన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు మాసమ్మ, విద్యుత్ కార్మికులు రాజు,శ్రీనివాసులు, లక్ష్మణ్, నాగేంద్రం, విజయ్, అయ్యూబ్, రాజశేఖర్, హరిఫ్, నాగేష్, సాంబశివుడు, రవి ఉన్నారు.

## సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి ప్రవాస భారతీయుల మద్దతు..



**వెల్దండ, మే 01 ప్రభాతవార్త:** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున సభలు నిర్వహించి మద్దతు తెలుపుతున్నారు. డాల్లాస్, టెక్సాస్, ఓస్టన్‌లలో నివసిస్తున్న భారతీయులు రాఘవేందర్‌రెడ్డిని ఆహ్వానించి సన్మానించి తమ మద్దతు తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ స్థాపించి పేద ప్రజల అభ్యున్నతి, గ్రామాలాభివృద్ధికి, ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందజేస్తున్న రాఘవేందర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తే తమ మద్ధతు ఉంటుందని భరోసానిచ్చారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

**వెల్దండ మే 1 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన నేనావత్ తారాసింగ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి తారాసింగ్‌ను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. బాధితుడికి అండగా నిలుస్తానని, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ నాగులునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కాల్వను పునర్ నిర్మించాలని వినతి



**వెల్దండ, మే 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బండోనిపల్లి గ్రామంలో సర్వే నెం.302,303,305లో కాల్వ గుండా నీరు వచ్చేది. పట్టా దారులు మొగుళ్లకుంట కాల్వను పూడ్చారు. పూడ్చిన కాల్వను వెంటనే తిరిగి పునర్ నిర్మించాలని సోమవారం ప్రజావాణిలో రైతు ఎనుముల శేఖర్‌రెడ్డి తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందించారు. పూడ్చిన కాల్వ పనులను పరిశీలించి పునర్ నిర్మించేందుకు చర్యలు చేపడుతామన్నారు.

## వివాహానికి జడ్పీటిసి ఆర్థిక చేయూత..

**అడ్డాకుల,మే 1 ప్రభాతవార్త :** మండలంలోని రాచాల గ్రామానికి చెందిన ఖాసిం గత రెండు సంవత్సరాల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఖాసింకు నలుగురు ఆడపిల్లలు సంతానం. వారి కుటుంబంలో ఒక అమ్మాయిని పై చదువులు చదివించి వివాహానికి ఆర్థిక సహాయం అందజేస్తానని ఇచ్చిన మాట ప్రకారం వారి కూతురు నస్రిన్ బేగంకు ఇంటర్ చదువుకై నలభై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి చదివించారు. ఈనెల 4వ తేదీన వివాహం నిశ్చయమైనందున జడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి వారి గృహానికి వెళ్లి వివాహ ఖర్చులకు లక్ష రూపాయలు అందజేశారు. స్వర్గీయ ఖాసిం కుటుంబ సభ్యులు జడ్పీటిసికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అడ్డాకుల మండల సింగిల్‌విండో అధ్యక్షులు జితెందర్‌రెడ్డి, ఉద్యమ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజా గోరీ, గ్రామస్తులు మదనాపురం మార్కెట్ కమిటి డైరెక్టర్ చక్రధర్‌రెడ్డి, గంగిరెడ్డి,రాజుగౌడ్,కుటుంబసభ్యులు జావీద్‌అలీ, అన్వర్‌తో పాటు రవిందర్, రవి, రాములు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం



**మద్దూరు,మే 1 ప్రభాతవార్త :** మండలంలోని భూనీడు గ్రామంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఐఎఫ్‌టియు భవన నిర్మాణ కార్మికులు, గ్రామ పంచాయతీ వర్కర్లు గ్రామీణ ఉపాధి హామీ వర్కర్లు మేడే సందర్భంగా జెండావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎదురింటి నరసింహ, అదేవిధంగా ఆయా గ్రామ సభ్యులు సవారి కొండన్న, కొమ్ము మైపాల్, బోడ కిష్టప్ప, మోహన్ పాల్గొన్నారు.

# రైతులు సంతోషంతో గడపడం శుభపరిణామం

- ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం
- అట్టహాసంగా ముగిసిన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేసిన ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి



ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం



**ఇటిక్యాల,మే 1 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా బండలాగుడు పోటీలు ఏర్పాటు చేసుకుని రైతులు సంతోషంతో గడపడం మంచి శుభపరిణామం అని పోటీలలో గెలుపోటములు సహజమేనని ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉదండాపూరం గ్రామంలో శ్రీ తిమ్మవ్వ జాతర బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలు రెండు రోజుల పాటు కొనసాగాయి. మొదటిరోజు ఆరుపళ్ల విభాగం బండలాడుగు పోటీలను నిర్వహించారు. రెండవ రోజు సోమవారం న్యూ కేటగిరి బండలాగుడు పోటీలను నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి రోజు ఆరు రూపాయల విభాగంలో 12 జతల పాల్గొనగా అందులో 6 జతల ఎద్దుల యజమానులను విజేతలుగా ఎంపిక చేశారు. ఆరుపళ్ల విభాగం విజేతలు 1 కర్రెప్ప గొర్లఖాన్‌దొడ్డి, మొదటి బహుమతి 40 వేలు, దాత సర్పంచ్ అయ్యమ్మ దానం, రెండో బహుమతి మహాదేవమ్మ అంజనమ్మ 30 వేలు, దాత సర్పంచ్ అయ్యమ్మ దానం, మూడోబహుమతి రామచంద్రారెడ్డి 20 వేలు దాతలు గ్రామానికి చెందిన చిన్నగోవిందు, జక్కుల గోపాల్, నాలుగో బహుమతి సీతారాములు, రామేశ్వరమ్మ, 15 వేలు దాత సి.రవి, ఐదవ బహుమతి పెద్దయ్య 10 వేలు, దాత వేముల గ్రామానికి చెందిన సురెందర్, ఆరవ బహుమతి ఎండి భాష 5 వేలు, దాత పి.రవిలు బహుమతులు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మొదటిరోజు ఆరుపళ్ల విభాగంలో గెలుపొందిన వారికి సర్పంచ్ అయ్యమ్మదానం ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. సోమవారం రెండో రోజు న్యూ కేటగిరి విభాగంలో గెలుపొందిన ఆరుగురు విజేతలు 1 మొదటి బహుమతి, అచలేష్‌రెడ్డి 50 వేలు, దాత సి. వెంకటన్న, రెండో బహుమతి నరసింహనాయుడు 40 వేలు దాత చిన్న నాగిరెడ్డి, మూడో బహుమతి ఖాజా హుస్సేన్ 30 వేలు, దాతలు సి.చిన్న మద్దిలేటి, కురువ మూగన్న, నాలుగో బహుమతి విజేత వెంకటేష్ 20 వేలు దాత నక్క ఈదన్న, ఐదవ బహుమతి విజేత రామసుబ్బారెడ్డి 15 వేలు దాత తలారి నరసింహుడు, ఆరవ బహుమతి విజేత శివకోటి10 వేలు,దాత షాబాద్ గ్రామానికి చెందిన పెద్ద మద్దిలేటి ముందుకు రాగా గెలుపొందిన విజేతలకు బహుమతులను ఇచ్చేందుకు ముఖ్య అతిథిగా ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, అలంపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్‌లు హాజరై బహుమతులు అందజేశారు. ఆత్మలింగారెడ్డి, అంజి, సర్పంచ్ అయ్యమ్మదానం, గజేంద్ర, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

**మమబూబ్‌నగర్ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ జి రవినాయక్ అధికారులు ఆదేశించారు. వివిధ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని చెప్పారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈనెల 6న మంత్రి కేటీఆర్ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న దృష్ట్యా ఇందుకు సంబంధించి అన్ని పనులను రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని రహదారుల వెంట మొక్కల ట్రిమ్మింగ్,ఎప్పటికప్పుడు నీరు పట్టాలని పట్టణంలో శానిటేషన్ సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. పంటనష్ట వివరాల సేకరణలో భాగంగా ఈనెల 28,29,30న రాత్రి కురిసిన వర్షాలకు కూడా కొన్ని చోట్ల పంటనష్టం వివరాలు నివేదిక ఇవ్వాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉదండాపూర్ రిజర్వాయర్‌లో మిగిలిన 5ఎకరాల భూసేకరణ వెంటనే పూర్తి చేయాలని జడ్చర్ల తాసిల్దార్‌ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన మన ఊరు – మన బడి పనులను ఇంజినీరింగ్ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభించేనాటికి పనులు పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల స్పెషల్ అధికారులు తనిఖీ చేయాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### -నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



ప్రజావాణిలో ధరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 01 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. అత్యధికంగా ధరణి ఫిర్యాదులు రావడంతో వాటిని పరిశీలించి కలెక్టర్ లాగిన్‌లో ఉన్నవి అక్కడే ఆన్‌లైన్ ద్వారా పరిష్కరించారు. మరికొన్ని ఆర్డీఓ, తహసీల్దార్ల లాగిన్‌లో ఉన్న వాటిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశిస్తూ మండలాలకు పంపించారు. ధరణి కాకుండా ఇతర సమస్యలపై వచ్చిన 13 ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపుతూ త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో డీఆర్డీఏ పీడీ నర్సింగరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- నారాయణపేట జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి,మే 1 ప్రభాతవార్త:** సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 6 మంది బాధితులు జిల్లా ఎస్పీని కలిసి సమస్యలను తెలిపి ఆర్జీలు ఇచ్చారు. వారి సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడి బాధితుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. భూములకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు అయినా కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు ముందస్తుగా బాధితుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించినచో చాలా వరకు జరగబోయే నేరాలను అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. బాధితులకు అండగా ఉండి న్యాయం అందించడానికి పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషి చేయాలన్నారు. నేరాలను అరికట్టడానికి నిరంతరం గస్తీ ,పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండి నేరాలను నియంత్రించాలని సూచించారు. ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో పనితీరును మెరుగుపరచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సైలు క్రమం తప్పకుండా విధుల్లో ఉన్న అధికారులతో ముఖాముకి సంభాషిస్తూ పరిస్థితులను తెలుసుకుని చర్యలు తీసుకోవాలన్నారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు చేపడుతున్న దర్యాప్తు పూర్వాపరాలను బాధితుడు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుత సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు కంప్లైంట్ చేయడానికి టోల్ ఫ్రీ నంబర్ 1930 గుర్తుంచుకోవాలని అన్నారు.

## సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేయాలి

- గద్వాల జిల్లా ఎస్పీ సృజన



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

**గద్వాల ప్రతినిధి,మే 1 ప్రభాతవార్త :** శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై పోలీస్‌శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ కరణం సృజన అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు ఇతరుల చేత ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు. అలాగే సివిల్ వివాదాలను ఫిర్యాదు దారులు కోర్టులలో పరిష్కరించుకోవాలని, సివిల్ వివాదాలు స్వీకరించబడవనే విషయాలను ఫిర్యాదుదారులు గ్రహించాలని అన్నారు.వచ్చిన 8ఫిర్యాదుల వివరాలలో భూ వివాదాలకు సంబంధించి 5,గొడవలకు సంబంధించి 1,దౌర్జన్యంగా ప్లాట్‌ను ఆక్రమించుకున్న విషయంలో1,ఇతరఅంశాలకుసంబంధించి1ఫిర్యాదు తీసుకున్నట్లు తెలిపారు.

## అంబలి కేంద్రం ప్రారంభం



**గద్వాల ప్రతినిధి,మే 1 ప్రభాతవార్త:** వేసవిలో బలవర్ధకమైన అంబలి తాగడం వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం పాత బస్టాండ్‌లో 1983,84 సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు జిల్లా కలెక్టర్‌కు బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం గద్వాలకు వచ్చే ప్రజలకు అంబలి కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంబలి కేంద్రం ఏర్పాటు చేయడంపట్ల నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కరుణకుమార్, ప్రధాన కార్యదర్శి శివరతన్, కోశాధికారి రామకృష్ణలతో పాటు గద్దం కృష్ణారెడ్డి, నామాల శ్రీకాంత్, శ్రీనివాసులు, జనార్ధన్‌గౌడ్, శ్రీవాణి, గోమతి, సుజాత, నాగరాణి పాల్గొన్నారు.

## ఖాసీం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**అడ్డాకుల,మే 01 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాచాల గ్రామానికి చెందిన ఖాసీం గత రెండు సంవత్సరాల క్రితం గుండెపోటుతో మరణించారు. ఖాసీం మరణవార్తను తెలుసుకొని ఆయన పార్థీవ దేహానికి నివాళి అర్పించి, వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని మృతుడు ఖాసీం భార్య మైముదాబేగం దంపతులకు 5 ఆడపిల్లలు ఆనాడు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేస్తూ కుటుంబంలోని ఒక అమ్మాయికి పై చదువులు చదివించి, వివాహానికి ఆర్థిక సహాయం చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం వారి కూతురు నస్రిన్ బేగంకు ఇంటర్మీడియట్ చదువుకై రూ.40వేలు ఆర్థిక చేసి చదివించారు. ఈనెల 4వ తేదీన ఆమె వివాహం నిశ్చయమైనందున జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వివాహ ఖర్చులకు రూ.1లక్ష అందజేశారు. ఈ సందర్భంగా ఖాసీం కుటుంబసభ్యులకు రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల సింగిల్‌విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, ఉద్యమ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, మండల కోఆప్షన్ ఖాజ గోరి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వీఓఎల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలి

**వెల్దండ,మే 01 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను చైతన్య పరుస్తూ విధులు నిర్వహిస్తున్న ఐకేపీ వీఓఎల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గత 15 రోజులుగా వీఓఎలు తమ న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దీక్షలు చేపట్టారు. సోమవారం దీక్షా శిబిరాన్ని వైఎస్సార్‌టీపీ నియోజ కవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందాలంటే వీఓఎలు ముఖ్యమైన పాత్ర వహిస్తారని, కనీస వేతనం రూ.30 వేలు అందించి హామీ మేరకు ఉద్యోగ భద్రత కల్పించి ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వీఓఎల సమస్యలు పరిష్కారమయ్యే వరకు వైఎస్సార్ టీపీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, నరేష్ గౌడ్,రాకేష్‌రెడ్డి,పవన్,వెంకట్‌సాయి,మధు, వీఓఎలు మహిపాల్, జంగమ్మ, వసంత, అల్లాజీ, జహేదాతో పాటు తదితరులు ఉన్నారు.

## పెద్ద ధన్వాడ సర్పంచ్ నల్లబోతుల మార్థమ్మకు నివాళి అర్పించిన బిఆర్ఎస్ యువజన నాయకులు

**గద్వాల ప్రతినిధి,మే1 ప్రభాతవార్త:** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ సర్పంచ్ నల్లబోతుల మార్థమ్మ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి భౌతిక కాయానికి పూ లమాల వేసి వారి కుమారులు రాజోలిమండల ఎంపిపి మరియ మ్మ, నతానియేల్‌కు వారి కుటుంబసభ్యులకుప్రగాఢసానుభూతి తెలిపారు.వీరి వెంట ప్రభాకర్, దేవ రాజు, కార్తీక్, సునిల్, అంజన్న, బీసన్న, పురుషోత్తం, విజయ్ ఉన్నారు.

## కార్మిక దినోత్సవం వేడుకలు..

**కెటిదొడ్డి,మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలో కార్మిక దినోత్సవం సందర్భంగా సోమవారం నందిన్నె గ్రామంలో మేడే కార్మికుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమరాయుడు, మండల యూత్ అధ్యక్షుడు మహాదేవ్, సప్లయ్ ఆంజనేయులు, రంగారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు ప్రారంభం..

**ఉట్కూర్,మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఓబులాపూర్ గ్రామంలో కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జడ్పీటిసి అశోక్‌గౌడ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసు కోవాలని కంటి పరీక్ష చేసి వాళ్లకు సరైన అద్దాలను ఇస్తారని ప్రజ లందరు చూయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ డా. భవాని, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, మంజుల, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పర్యవేక్షకులు నరసింహులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యశాలను పరిశీలించిన పిఓఎన్సిడి సౌభాగ్యలక్ష్మి

**ఉట్కూర్,మే 1 ప్రభాతవార్త :** ఉట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా పిఓఎన్సిడి అధికారిని డా. సౌభాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశా రు.ఇందులో భాగంగా 30సంవత్సరాల యవస్సు ఉన్నవారం దరికి ఎన్సిడి స్క్రీనింగ్ చేయాలని, నిర్ధారిత రోగులకు చికిత్స సరైన వి ధంగా అంతున్నాయా లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డా.హబీబ్ ఎన్సిడి,స్టాఫ్‌నర్సు రాజశ్రీ పాల్గొన్నారు.

## సమస్తపూర్ గ్రామ శివారులో చెక్‌పోస్టు ఏర్పాటు..

**ఉట్కూర్,మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సమస్తపూర్ గ్రామ శివారులో కర్ణాటక నుండి అక్రమంగా వరిధాన్యం వస్తుందని దీనికోసం చెక్‌పోస్టును ఏర్పాటు చేస్తున్నామని ఏఓ గణేష్‌రెడ్డి, సిఐ సీతయ్య, ఎస్సై రాములు తెలిపారు. కర్ణాటక నుంచి వచ్చే వరిధా న్యం వల్ల తెలంగాణ ప్రజలు చాలా నష్టపోతున్నారని దానికోసం చెక్‌పోస్టును ఏర్పాటు చేశామని తెలిపారు.

## శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూల్చివేత

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సి పాలి టీ పరిధిలోని 20వ వార్డులో ఎస్‌వీపీ నగర్‌లో శిథిలావస్థలో ఉన్న ఇంటిని అధికారాలు సోమవారం కూల్చివేశారు. శిథిలావస్థలో ఉన్న ఇంటి చుట్టపక్కల వారు పాములు, ఇతర సమస్యలతో ఇబ్బం దులు పడుతున్నామని తెలుపడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెప ల్లి లక్ష్మిరవీందర్ పరిశీలించారు. ఇంటి యజమానులతో మాట్లాడి అధికారులతో ఇంటిని కూల్చివేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుంకసారి రమేశ్, ఉమాశంకర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రవీందర్,టైగర్ నర్సింహులు,కోనేటి నర్సింహ,గుండు వెంకటేశ్,బాలమణి ,తదితరులు పాల్గొన్నారు.